ప్రజాశక్తి

బుధవారం 27 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

జిల్లా సంప్రదింపులు, సమీక్షా కమిటీల సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : వార్షిక రుణ ప్రణాళికను తుచ తప్పకుండా అమలు చేసేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డులు ఉన్న 4,510 మంది కౌలు రైతులకు రూ.39 కోట్లు మంజూరు లక్ష్యానికి గాను ఇప్పటివరకు కేవలం రూ.5 కోట్లు మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. ఈఏడాది జిల్లాలో 20,557 మంది చిరువ్యాపారులకు రుణాలు మంజూరు లక్ష్యంగా నిర్ధేశించామని, ఇప్పటివరకు 19,464 మందికి రుణాలు మంజూరు చేసి 89 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. మంజూరైన ప్రతి ఒక్కరికి తక్షణమే రుణాలు పంపిణీ చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలలో ప్రాధాన్యత రంగంలో రూ.19 వేల కోట్ల లక్ష్యానికి గాను రూ.7,792 కోట్లు మంజూరు చేసి 41 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. ప్రాధాన్యేతర రంగాలకు రూ.20 వేల కోట్ల లక్ష్యానికి గాను రూ.19,584 కోట్లు మంజూరు చేసి 98 శాతం లక్ష్యం సాధించడం పట్ల కలెక్టర్ బ్యాంకర్లను అభినందించారు. మొత్తంగా రూ.39 వేల కోట్లకుగాను ఇప్పటివరకు రూ.27,376 కోట్లు మంజూరు చేసి 70 శాతం లక్ష్యం పూర్తిచేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగానికి రూ.8,500 కోట్ల రుణ లక్ష్యానికిగాను రూ.3,249 కోట్లు మంజూరు (మిగతా 6లో)

బొబ్బరతో బెంబేలు

మిర్చి మొక్కలను తొలగించేస్తున్న రైతులు

ప్రజాశక్తి - వీరులపాడు, ఎ.కొండూరు, గంపలగూడెం : మిర్చి పంటను సోకిన బొబ్బర తెగులు రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు, ఎ.కొండూరు మండలాలతోపాటు ఇంకా పలు మండలాల్లో ఉధృతంగా ఉన్న బొబ్బర తెగులుతో రైతులు నష్టాలపాలువుతున్నారు. ఇప్పటిదాకా సాగుచేసిన తమ మిర్చి పంటను తొలగించేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల కోసం ప్రయత్నిస్తున్నారు. వీరులపాడు మండలంలోని పలు గ్రామాల్లో మిర్చికి బొబ్బర తెగులు సోకింది. దీంతో మిర్చి చాలా వరకు దెబ్బతినిపోయింది. మండలంలోని చౌటపల్లి గ్రామంలో దొడ్డపునేని రాధాకష్ణా అనే రైతు తన ఏడెకరాల్లో మిర్చిని సాగుచేశాడు. అయితే ఈ తెగులు సోకడంతో నాలుగెకరాల్లో పంటను పీకివేశాడు. మిగిలిన మూడెకరాల్లో కూడా పంటను పీకేసే పరిస్థితి ఏర్పడింది. మిర్చి సాగుకు ఇప్పటికే ఎకరానికి రూ.80 వేల చొప్పున సుమారు రూ.5.60 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. మిర్చి విత్తనాలను కంచికచర్లలో కొనుగోలు చేశారు. సత్యభామ కంపెనీకి విత్తనాలను ఒక్కో ప్యాకెట్ రూ.800 చొప్పున కొనుగోలు చేసి సొంతంగానే నారు పెంచుకొని మిర్చి సాగు చేపట్టాడు. కానీ తెగులు సోకి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇదే గ్రామంలో (మిగతా 6లో)

వీరులపాడు మండలం చౌటపల్లిలో ట్రాక్టర్‌తో మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

బాధిత రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం నేతలు

వైరస్ బారినపడి దెబ్బతిన్న మిర్చి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎ.కొండూరు మండలం చీమలపాడు, అట్లప్రగడ గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి పంటను రైతు సంఘం నాయకులు ఎస్.కష్ణారెడ్డి, ఆళ్ల అమ్మిరెడ్డి, దేశిరెడ్డి చిన్న లక్ష్మారెడ్డి, సోమా యోహాన్, బొమ్మెన శ్రీనివాసరావు, గొల్లమందల సర్పంచ్ డి.రాముడు మంగళవారం పరిశీలించారు. ఈ (మిగతా 6లో)

అనుమానం వస్తే పెరికివేయండి : ఉద్యానవన అధికారి

మిర్చి మొక్కకు తెగులు సోకిందని అనుమానం వస్తే వెంటనే ఆ మొక్కను పెరికివేయాలని తిరువూరు ఉద్యానవ శాఖ అధికారి సోహైల్ అహ్మద్ తెలిపారు. మంగళవారం గంపలగూడెం మండలం కొనిజర్ల గ్రామంలో ఆయన మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో పంటకు రసం పీల్చే పురుగు ఉధతి ఎక్కువైందన్నారు. తద్వారా వైరస్ సోకే అవకాశం ఉందన్నారు. మోతాదుకు (మిగతా 6లో)

కట్టలేరుపై వంతెన నిర్మించాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ
- నేతల ముందస్తు అరెస్టు సరికాదు
- ఇచ్చిన హామీని సిఎం నిలబెట్టుకోవాలి

ఎ.కొండూరు స్టేషన్ వద్ద సిపిఎం నేతల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సిపిఎం చేపట్టిన 'చలో అసెంబ్లీ'ని అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ఖండించారు. సిపిఎం గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేటలకు చెందిన 23 మంది మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారని తెలిపారు. ఈ బ్రిడ్జి కూలిపోయి ఐదేళ్లు పూర్తయినా ఇప్పటి వరకు నూతన బ్రిడ్జి నిర్మించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తిరువూరులో జరిగిన సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అట్టహాసంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఈ ప్రకట చేసి ఇప్పటికి ఆరు నెలలవుతున్నా బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదన్నారు. సమస్యను పరిష్కరించకుండా ఎన్ని రోజులు గడుపుకుంటూ పోతారని ప్రశ్నించారు. వైసిపి నేతలు రోజుకో మాట చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సిఎంను కలిసి తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరేందుకు సిద్ధమైన సిపిఎం నేతలను రెండురోజుల పాటు అరెస్టు చేయించటం శోచనీయమని పేర్కొన్నారు. నిధులు విడుదల చేసి కట్టలేరు హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే ప్రారంభించాలని, అరెస్టుచేసిన సిపిఎం నేతలను వెంటనే విడుదల చేయాలని డివి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎపి కౌలు రైతు సంఘం ఖండన

బ్రిడ్జి నిర్మాణానికి ఆందోళన చేపట్టిన సిపిఎం నేతల అక్రమ అరెస్టులను ఎపి కౌలు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు ఖండించారు. 2018 జూలై, ఆగస్టుల్లో వచ్చిన అధిక వర్షాలు, వరదలకు వినగడప బ్రిడ్జి కూలిపోయిందని గుర్తుచేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారినా కొత్త బ్రిడ్జి నిర్మించలేదని విమర్శించారు. బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

'చలో అసెంబ్లీ'ని అడ్డుకున్న పోలీసులు

నేతల ముందస్తు అరెస్టు

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట : ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరుపై ఐదేళ్ల క్రితం కూలిపోయిన వంతెన స్థానంలో హై లెవల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన మంగళవారం చేపట్టిన 'చలో అసెంబ్లీ'ని పోలీసులు అడ్డుకున్నారు. వంతెనపై (మిగతా 6లో)

తిరువూరులో అరెస్టయిన నేతలను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, జిల్లా నాయకురాలు ఎన్‌సిహెచ్.సుప్రజ

మచిలీపట్నంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాల నేతలు

విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలి

కృష్ణా కలెక్టరేట్ వద్ద వామపక్షాల ధర్నాలో నేతలు

వార్త 5లో

రాతి మండపాల తొలగింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కనకదుర్గమ్మ దేవస్థానం మహామండపానికి వెళ్లే కనకదుర్గానగర్ దారిలో రెండు వైపులా గత కొంత కాలం క్రితం దేవస్థానం అధికారులు ఏర్పాటుచేసిన పెర్గోలా రాతి మండపాన్ని తొలగిస్తున్నారు. ఈ తొలగింపు పనులను దుర్గగుడి అధికారులు సోమవారం ప్రారంభించారు. దేవాదాయ శాఖ అధికారుల ఆదేశం మేరకు 2018లో అప్పటి ఆలయ ఇఓ కోటేశ్వరమ్మ వీటిని సుమారు రూ.5.5 కోట్లతో ఏర్పాటు చేశారు. తాజాగా వీటి తొలగింపు పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇఓలు మారినప్పుడల్లా ఇలా ఏదోఒకటి కూల్చివేస్తున్నారని విమర్శిస్తున్నారు. దీంతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అంటున్నారు. ఇప్పటికే దుర్గగుడిపై ఉన్న అన్నప్రసాద భవనాన్ని పడవేసిన అధికారులు...దానిని దేవస్థానం కింద ఓ అద్దె భవనంలో ఏర్పాటు చేసిన (మిగతా 6లో)

రాతి మండపాన్ని తొలగిస్తున్న దృశ్యం

దళితుల సమస్యల పరిష్కారానికే రక్షణయాత్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దళిత పేటలు, గ్రామాలలో దళితుల ఆర్థిక, సామాజిక సమస్యలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు దళిత రక్షణ యాత్ర బృందం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లాలో ఎనిమిది రోజులుగా కెవి పిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల కార్యకర్తలు బైకుయాత్రలు నిర్వహిస్తున్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రాంతంలో కొత్తపేట లలితమ్మ వీధి, వెయ్యల వారి వీధుల్లో దళిత ప్రజలు పేటలోని సమిష్టి, వ్యక్తిగత సమస్యలు యాత్ర దష్టికి తీసుకువచ్చారు. కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా దళిత యువకుడు పత్తిపాటి జయకర్ (ఐడిఎఫ్‌సి బ్యాంకు ఉద్యోగి)పై కత్తితో దాడిచేయడాన్ని నాయకులు ఖండించారు. దాడికి గురైన పత్తిపాటి జయశంకర్‌ని మాచవరంలో దళిత రక్షణ యాత్ర బందం కన్వీనర్ కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్.శ్రీనివాస రావు, బిఎస్‌పి నాయకులు కె.వి.కోటేశ్వరరావు, తూర్పు సిటీ సభ్యులు పరామర్శించారు.

జయకర్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

రాతి మండపాల తొలగింపు అక్రమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కనకదుర్గా నగర్‌లో గత కొన్ని సంవత్సరాల క్రింత కోట్లు వెచ్చించి నిర్మించిన పెర్గోలా రాతి కట్టడం తొలగింపు అక్రమ మని జనసేన నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కనకదుర్గా నగర్ ప్రాంతాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నిర్మించిన రాతి మండపాలను ఎందుకు తొలగిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తమ్మిన లీలా కరుణాకర్ పాల్గొన్నారు.

వేరుశనగ ఉత్పత్తుల తయారీపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డాక్టర్ కే.ఎల్.రావు కషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వేరుశనగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ గురించి ఆత్మ వారి సౌజన్యంతో డాక్టర్ ఆర్ ప్రభావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు అంగనవాడీ సూపర్వైజర్లు, శిశు సంక్షేమం అధికారులు, వ్యవసాయ మహిళలు, కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ప్రభావతి మాట్లాడుతూ విలువతో కూడిన పీనట్ బటర్, లడ్డూలు తయారీ విదానం, చిరుధాన్యాలు, వేరుశనగలు కలిపి చేసిన బిస్కెట్లు ముఖ్య ఆకర్షణంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కష్ణంరాజు మాట్లాడుతూ వీటి యొక్క ఉత్పత్తుల తయారీ గురించి, విలువతో కూడిన నాణ్యమైనటువంటి చిరు ధాన్యాల ఆహార ప్రాముఖ్యతను వివరించారు.

పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలతో ఐసిటి అకాడమీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌లో భాగంగా పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల కేంద్ర ప్రభుత్వ వారితో అనుసంధానమైన ఐసిటి అకాడమీ చెన్నై వారితో ఐసిటి అకాడమీ వారు మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంఓయు) చేసుకున్నారు.. ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటగా పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల, కొత్తపేట, విజయవాడ వారిని ఎంచుకోని అమెరికాకు చెందిన హనీవెల్ వారి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్ క్రింద ఈ కళాశాల విద్యార్థులకు ఐసిటి అకాడమి వారు మరియు హనివెల్ కంపెనీ. వారిచే ఈ నెల 26 నుండి రెండు వారాల పాటు విద్యార్థులకి అమెజాన్ వెబ్ సర్వీసెస్ కోర్స్ ఉచితంగా నేర్పించి ఈ ప్రోగ్రామ్‌లో సెలెక్ట్ అయిన వారికి టిసిఎస్, హెచ్‌పి అమెజాన్ తదితర కంపెనీలలో ప్లేస్మెంట్స్ మరియు ఇంటర్‌షిప్‌తో పాటు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కలిపిస్తామని ఐసిటి అకాడమీ సీనియర్ రిలేషన్షిప్ మేనెజర్ యస్. దినకర్ రెడ్డి తెలియజేశారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కంచికచర్ల : దళిత రక్షణ యాత్రలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో మండ లంలో కరపత్రాలు పంపిణీ, ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. కొత్త పేట, అమర వరం, వేముల పల్లి, కేసర, గండేపల్లి గ్రామాలలో కంచికచర్ల అంబేద్కర్ నగర్, అరుందతి కాలనీ లలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కంచికచర్ల రైతుబజార్ వద్ద వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్ఠంగా అమలు జరపాలి జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు జరపాలి,అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజ్జం భూషణం, సుధాకర్,చావల.సజ్జనరావు, మహిళలు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు** దళితుల ఆత్మ గౌరవం, కూలీ ఉపాధి సంక్షేమం, సామాజిక న్యాయానికి విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు పిలుపు ఇచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఈ ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్స్‌ను కెవిపిఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

కంచికచర్లలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెనుగంచిప్రోలులో...

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 78 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్ జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఉన్న తాగునీటి సమస్యకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని గొల్లపూడి ఆర్‌డబ్ల్యుఎస్ సిఇ కార్యాలయంలో సిఇ గాయత్రిని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను సమావేశమై జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఉన్న తాగునీటి సమస్య గురించి వివరించారు. అనంతరం మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గానికి ఇప్పటికే జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన 78 కోట్ల రూపాయల నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు గానూ త్వరితగతిన టెండర్లను పిలిచి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వత్సవాయి గ్రామానికి తాగునీటి పైపులైనుకు, ఓవర్ హెడ్ ట్యాంకు మంజూరైన 3.26 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ వెంకటరమణ, డిఇ రవికుమార్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్ సిఇతో మాట్లాడుతున్న సామినేని

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

తిరువూరు : యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ప్రారంభ వేడుకల గోడ పత్రికను తిరువూరు యుటిఎఫ్ భవనంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడారు. 1974, ఆగస్టు 10వ తేదీన ఆనాటి పరిస్థితులలో చారి త్రక అవసరంగా ఆవిర్భవించిన యుటిఎఫ్ సంఘం 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు డి.అపర్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.ముత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇ.వి.భర త కుమారి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్. వినయ్ కుమార్, ఎన్. వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరపాలని కాంక్షిస్తున్నట్లు స్థానిక విద్యాశాఖ అధికారి ఎ.శ్యాంసుందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి చెల్లపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు సభ్యులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అమర్ భవన్లో యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.భవాని మాట్లాడుతూ జీతాలు అందక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని, జిపిఎస్‌కి తాము వ్యతిరేకమన్నారు. మండల అధ్యక్షుడు పిల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రారంభ ప్రచార జాతా ఈ నెల 29న జిల్లాలోకి ప్రవేశించనుందని, అక్టోబర్ 1న విజయవాడ కానూరులో సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే స్వర్ణోత్సవ ప్రారంభ సభలకు హాజరయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు పి.సుబ్రహ్మణ్యం సహాధ్యక్షులు కె.రవిబాబు కార్యదర్శులు నాగరాజు, ప్రకాష్, విజయ్, దస్తగిరి, బి.శ్రీనివాస్, ఎం.వి.సుబ్బారావు, చంద్రు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

తిరువూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పదివేల మందికి అన్నప్రసాదం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం వాసవి మార్కెట్‌లో సోమవారం రాత్రి వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పదివేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ తెదేపా కౌన్సిలర్లు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వాసవి మార్కెట్ 41వ వార్షికోత్సవ గణపతి ఉత్సవాలలో భాగంగా గణపతి పందిరిని సందర్శించి స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కావేరి ఆస్పత్రికి ట్రాన్స్‌స్టాన్ పురస్కారం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కావేరి హాస్పటల్ గుండె, ఊపిరితిత్తుల మార్పిడి బృందానికి తమిళనాడుకు చెందిన స్టేట్ ట్రాన్స్ ప్లాంట్ అథారిటీ (ట్రాన్స్ స్టాన్) ప్రతిష్టాత్మక అవార్డు లభించిందని హాస్పటల్ సీఈవో డాక్టర్ అయ్యప్ప తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. గుండె, ఊపిరితిత్తుల మార్పిడిలో విశేష కృషి చేసినందుకు తమకు పురస్కారం లభించినట్లు తెలిపారు. నిపుణులైన సర్జన్లు, నిష్ణాతులైన మత్తుమందు నిపుణులు, అంకితమైన కన్సల్టెంట్‌లు, మార్పిడిన సమన్వయ కర్తలతో కూడిన కావేరి హాస్పటల్ విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ వైద్య బృందం చికిత్స తరువాత కూడా పూర్తిస్తాయిలో పర్యవేక్షణతో పాటు వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు.

అన్నదానానికి విరాళం

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరు జిల్లా తెనాలి పట్టణం గాంధీనగర్‌కు చెందిన పాటిబండ్ల వేణుగోపాల్ కుమారుడు కార్తీక్ పేరు మీద రూ.11,116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నూతన కమిటీ

ప్రజాశక్తి - చందర్లపాడు : ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీని మంగవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఏటూరు గ్రామంలో మండల ఇన్‌ఛార్జి కోట సత్యానందం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నందిగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కనకపూడి వెంకటరత్నం మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఆర్‌పిఎస్ ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి దొండపాటి సుధాకర్ మాదిగ హాజరయ్యారు. అనంతరం అధ్యక్షునిగా మామిడి వెంకట్రావు మాదిగ,ఉపాధ్యక్షునిగా కురగంటి ప్రేమ్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దున్న స్వామి మాదిగ,కార్యదర్శిగా చావల మస్తాన్ మాదిగ,కోశాధికారిగా కంచర్ల సైదులు మాదిగ,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. నందిగామ, కంచికచర్ల తెలుగుదేశం పార్టీ , జనసేన నాయకులు కార్యకర్తలు 14వరోజు దీక్ష నిర్వహించారు. **వన్‌టౌన్ :** మంగళవారం టిడిపి పశ్చిమ కార్యాలయంలో 37వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహారదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో మెండు జ్యోతి, అల్లాడ మురళి, డివిజన్ కమిటీ సభ్యులు, పశ్చిమ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుకాశి సరిత, రాష్ట్ర బిసి సెల్ కార్యనిరవాహక కార్యదర్శి బూర కనకరావు, పాల్గొన్నారు. **మైలవరం :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మైలవరంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు పులి అరుణకుమారి, మొప్పసాని భూలక్ష్మీ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని త్వరగా బెయిల్ రావాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నుండి విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, గుణదల మేరిమాత చర్చి వరకు పాదయాత్ర నిర్వహిస్తుంటే గొల్లపూడిలో పోలీసులు అడ్డగించి వారిని అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో వారిని స్టేషన్‌లో దేవినేని ఉమా స్థానిక పార్టీ నేతలు కౌన్సిలర్లతో కలిసి పరామర్శించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో 18 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో మంగళవారం పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామ తెలుగు మహిళలు నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్‌లు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్న వారికి కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు.

30 నుంచి 'ఆరోగ్య సురక్ష' వైద్యశిబిరాలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజల ఆరోగ్య సమస్యలకు స్థానికంగానే నిపుణులైన వైద్యుల ద్వారా చికిత్స అందించడమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమ ధ్యేయమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు అన్నారు. మంగళవారం బంటుమిల్లి మండలం అర్థమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నడూ లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్య సిబ్బందితో వచ్చి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్య సహాయం అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో 30 రోజుల పాటు ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలానికి ఒక గ్రామం చొప్పున ప్రతిరోజూ వైద్య శిబిరాలు జరుగుతాయని, ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఇద్దరు పీహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల నుంచి ఒక స్పెషలిస్టు వైద్యుడు హాజరవుతారని తెలిపారు. ఇప్పటికే వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలను గుర్తించి ఎఎన్ఎంలకు సమాచారం అందించారన్నారు. ఎఎన్ఎంలు మళ్లీ ఇంటింటికీ తిరిగి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి వైద్య శిబిరానికి టోకెన్లు

వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్

అందజేస్తారని తెలిపారు. ఈ నెల 30 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే వైద్య శిబిరాల్లో 162 రకాల మందులతో పాటు 18 రకాల శస్త్రచికిత్సల వస్తువులు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో ఉంటాయన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారిని వైద్యులు పరీక్షిస్తారని, అవసరమైన వారికి ఈసీజీ వంటి వైద్య పరీక్షలు కూడా చేసి ఉచితంగా మందులిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ గీతాబాయి, ఇన్చార్జి ఆర్డీవో నారాయణరెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్ రంగనాథ్, స్పెషలిస్ట్ డాక్టర్ సురేఖ, బంటుమిల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విన్నకోట కామరాజు పవన్ సాయి, బంటుమిల్లి మండల వైద్యులు డాక్టర్ చేజర్ల సౌందర్య, డాక్టర్ కె.సువర్చల, డాక్టర్ వి.జయశ్రీ పాల్గొన్నారు.

టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగవంతం

కృష్ణాజిల్లాలో టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో గుడివాడ మల్లాయపాలెం, మచిలీపట్నం రుద్రవరం, గోశాల, ఉయ్యూరులలో టిడ్కో గృహాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుడివాడ టిట్కో గహాల సముదాయంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఆ దిశగా పనులు చేపట్టాలన్నారు. గుడివాడ మల్లాయపాలెం రెండు దశల్లోని 8912 గృహాల్లో ఇప్పటివరకు 6701 మంది లబ్ధిదారులకు, మచిలీపట్నం మండలం గో సంఘం లోని 864 గహాలలో 525 గృహాలను, ఉయ్యూరు మునిసిపాలిటీ పరిధిలో జెమినీ పాఠశాల ప్రాంగణంలో 1824 గృహాలకు 655 గృహాలకు, గండిగుంట ప్రాంతంలో 480 గృహాలకు 244 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తయ్యిందన్నారు. మిగిలిన గృహాలకు కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ప్రాజెక్ట్ అధికారి చిన్నోడు, గుడివాడ మచిలీపట్నం, ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్లు మురళీకృష్ణ, చంద్రయ్య, పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాల వెల్లువతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న పాల వెల్లువ పథకంపై మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. పెద అవుటపల్లి, ఆత్కూరు, తేలప్రోలు, మానికొండ, ఉంగుటూరు, ఇందుపల్లి, వేంపాడు, చాగంటిపాడు, తరిగొప్పులకు చెందిన లబ్దిదారులతో ఎంపిడిఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గేదె కొనుగోలు కోసం లక్ష రూపాయల వరకు బ్యాంకు ద్వారా చేయూతనిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో ఇఒ ఎం.అమీర్ బాష, పశు వైద్యాధికారి మల్లిబాబు, ఎపిఎం ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

'బెరాకా' వితరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమస్యలు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి వితరణ అందిస్తున్న బెరాకా సంస్థ సేవా స్ఫూర్తి అభినందనీయమని కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కొనియాడారు. బెరాకా మినిస్ట్రీస్ చైర్మన్ కిరణ్‌పాల్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కుంచెంపూడిలో ఉన్న ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం టివి, వాటర్ డిస్పెన్సర్ మంగళవారం డిఆర్ఓ కార్యాలయంలో వసతి గృహ వార్డెన్‌కు డిఆర్ఓ చేతుల మీదుగా అందించారు. అలానే ఏలూరు కి చెందిన ఏలూరుకు చెందిన పత్రికా విలేఖరి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల దిశ స్వయం ఉపాధి కొరకు కుట్టుమిషన్ ను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కప్పిరి ఆశీర్వాదం, సభ్యులు చందమామ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని చైతన్యపరిచేలా జాతాలు

పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్

ప్రజాశక్తి-గన్నవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరచడానికి మూడు జాతాలు అక్టోబర్ 21 నుంచి నవంబర్ 7 వరకు తిరుగుతాయని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తెలిపారు. గన్నవరంలో మూడు రోజులుగా జరుగుతున్న పాటకు డప్పు రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన సభలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే మూడు జాతాలు నవంబర్ 7కు విజయవాడ చేరుకుంటాయన్నారు. ప్రజలను చైతన్యపరచడమే జాతా ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలన్నీ అమ్మేసి ఉద్యోగులను, కార్మికులను వీధుల్లోకి నెట్టేస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. మోడీ తోక పట్టుకుని తిరుగుతూ రాష్ట్రంలోని పాలకులు ఇష్టం వచ్చినట్లుగా

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో ప్రజా మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఉద్యమాల్లోకి వచ్చి ప్రజా వ్యతిరేకులను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. అనంతరం పాటలు పాడి అందరిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె ఖాసిం, అధ్యక్షులు కొండల బాబు, జిల్లా నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక శ్రీనివాస సెంటర్లో బంగారు ఆభరణాల తయారీ దుకాణంలో చోరీ కేసును పోలీసులు చేధించారు. మంగళవారం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ తులసీధర్ మాట్లాడుతూ సయాజి దేవ్‌కర్ దుకాణంలో చోరీ జరిగినట్లు ఈ నెల 14వ తేదీన ఫిర్యాదు అందిందన్నారు. తక్షణమే విచారణ చేపట్టాడం జరిగిందన్నారు. ప్రాథమిక విచారణలో వినోద్ పాటిల్ అనే యువకుడు దోపిడీ చేసినట్లు గుర్తించామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విజయవాడలో దొంగను అదుపులోకి తీసుకుని ఆరు బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకుని 12 రోజుల్లోనే కేసును చేధించామని సీఐ చెప్పారు. కేసు పరిష్కారంలో కషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ నాగరాజు, ఎఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తికి ఏడాది జైలు

ప్రజాశక్తి-గన్నవరం: కేసరపల్లి గ్రామంలో వదిన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో కొల్లి శ్రీకాంత్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ మంగళవారం గన్నవరం కోర్టు తీర్పు చెప్పింది. 2021లో కేసరపల్లిలో తన పట్ల శ్రీకాంత్ అసభ్యకరంగా ప్రవర్తించాడని మహిళ ఫిర్యాదు చేసింది. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితునికి ఏడాది జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ప్రతిభా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణస్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం విద్యార్థిని విద్యార్థులు అన్ని అంశలలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ అవరణలో

విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 38 మంది వివిధ పోటీలలో ప్రథమ స్థానాలు సాధించి బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంజుల పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో ప్రతిభ చాటిన గౌతమ్ స్కూలు విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్స్ ఎం.సత్యరామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, జబ్రినా అభినందించారు. మంగళవారం స్థానిక గౌతమ్ స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫెస్టివల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించి బహుమతులు పొందినట్లు తెలిపారు. మాంటిస్సోరి విద్యార్థులు వివిధ అంశాలలో విజయం సాధించినట్లు స్కూల్ ప్రెసిడెంట్ వి.లక్ష్మీ, కరస్పాండెంట్ పివివి రమాదుర్గ, హెచ్ఎం జి.పద్మవతి తెలిపారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గన్నవరం: ఉంగుటూరు మండలం ఎలుకపాడు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం భవనం ఎంపిడిఓ జిఎస్‌వి శేషగిరిరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గ్రామములో ఉన్న రక్త హీనత, బరువు తక్కువ పిల్లలను ముందుగానే గుర్తించాలిని, ప్రెగ్నెంట్,లాక్టేట్ ఉమెన్ కు క్యాంప్ వివరములు తెలియచేసి వారు వైద్య పరీక్షలకు హాజరగునట్లు చూడాలి అని అంగన్ వాడి కార్యకర్తలకు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒ ఎం.అమీర్‌బాష పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మేరీ మిట్టీ మేరా దేష్ కార్యక్రమంలో భాగంగా దాదాపు 500 మంది విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్రభవానీ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల వ్యాయామోపాధ్యాయులు ధనాల నాగరాజు, మీరాసాహెబ్ పర్యవేక్షణలో మండల విద్యాశాఖాధికారిణి కమల నేతృత్వంలో ధూంధాం నిర్వహించారు.

ఒకటి నుంచి కృష్ణాలో వారాహి యాత్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు కష్ణాజిల్లాలో వారాహి విజయయాత్ర ఉంటుందని తెలిపారు. నాల్గో విడత వారాహి విజయ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొట్టే వెంకట్రావు, గడ్డం రాజు, పినిశెట్టి నాగ ఛాయాదేవి, వేణు, కర్రీ మహేష్ పాల్గొన్నారు.

నేడు నందివాడలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 27వ తేదీ బుధవారం గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నందివాడ మండల కేంద్రంలో కొండపల్లి కన్వెన్షన్ సెంటర్ ఉదయం 10:30 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుండి మధ్యాహ్నం వరకు అర్జీలు స్వీకరించి అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.

రేపు ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారులు ప్రమోషన్లలో రిజర్వేషన్‌ను కాపాడుకునేందుకు ఈ నెల 28వ తేదీన రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ నాయకులు కర్రా సునీల్ కుమార్, మద్దాల కృష్ణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వమని ఉన్నప్పటికి ఆస్థానంలో సంబంధం లేనివారికి ప్రమోషన్లు ఇచ్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారులు ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలను చర్చించి సమస్యల పరిష్కారానికి తగు సలహాలు సూచనలు తెలియజేసేందుకు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

1 నుండి ఓటు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అక్టోబర్ మొదటి వారంలో నూతన ఓటు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని మండల తహశీల్దార్ మహమ్మద్ రహమాన్ మస్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓట్ల స్వీకరణ ప్రతిరోజు జరుగుతుందని గత మూడు నెలలో 600 మంది కొత్త ఓట్ల కోసం అప్లికేషన్లు నమోదు కాబడ్డాయని వాటిని పరిశీలించి ఓటు గుర్తింపు కార్డులు మరో పది రోజుల్లో అందజేస్తామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందజేస్తామని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు గుర్తింపు కార్డు పొందాలని ఆయన కోరారు.

సిపిఎం సీనియర్ సభ్యులు సత్తెమ్మ మృతి

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక 22వ డివిజన్ సిపిఎం సీనియర్ సభ్యులు బాల బొమ్మ సత్తెమ్మ (85) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సంతాప సూచికంగా మృతదేహంపై పార్టీ జెండా కప్పి పలువురు సిపిఎం నేతలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కష్ణ, తూర్పు సిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నగర కమిటీ సభ్యులు విజ్జి గురుమూర్తి, డి వరప్రసాద్ పార్టీ ఇతర నాయకులు సంతాపం తెలిపారు. అంగన్‌వాడీ ధర్నా, ఆందోళనలు, అరెస్ట్‌ల్లో ఉన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు సత్తెమ్మ కుమారుడు, పార్టీ హోల్‌టైమర్ అయిన బాలబొమ్మ లక్ష్మణకు ఫోన్ చేసి, పరామర్శించారు. ఈమెకు ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె. అయితే ఈమె ఒక కుమారుడు బాలబొమ్మ లక్ష్మణ పార్టీ సెంట్రల్ సిటీలో హోల్‌టైమర్‌గా పని చేస్తుండగా, మిగిలిన వారు కూడా పార్టీకి అభిమానంగా ఉంటూ వస్తున్నారు. అటు పార్టీలో, ఇటు ఐద్వా కార్యక్రమాల్లో ఇటీవల వరకు డివిజన్‌లో సత్తెమ్మ చురుకుగా పాల్గొనేవారు. సాయంత్రం స్వర్గపురిలో సత్తెమ్మ దహన సంస్కారాలు జరిగాయి.

సత్తెమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం

రఘునందన్‌కు గుర్రం జాషువా జాతీయ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - తిరువూరు : అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్‌కు గుర్రం జాషువా 2023 జాతీయ సాహితీ పురస్కారం లభించింది. పలుపత్రికల్లో అనేక కవితలు, కథలు, వ్యాసాలు రచించడమే కాక ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి అనేక ఉపన్యాసాలు, కవిత పఠనం ద్వారా సుపరిచితుడై, ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు, హిందీ భాషల్లో రచించి భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా పైడిమర్రి ముఖచిత్రంతో పోస్టల్ కవరు విడుదల చేయడానికి విశేషంగా కృషి చేసిన ఆయనకు ఈ జాతీయ పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ బహుజన రచయితల వేదిక నిర్వాహకులు గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఈ జాతీయ పురస్కారాన్ని ఈ నెల 28న గురువారం ప్రదానం చేస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి తంగిరాల సోని సమాచారం ఇచ్చినట్లు రఘునందన్ మంగళవారం తెలిపారు.

క్యాంపు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

ప్రజాశక్తి- నందిగామ : లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ, మణిపాల్ హాస్పిటల్ విజయవాడ వారిచే సంయుక్తంగా నిర్వహించినటువంటి నందిగామ కె.వి.ఆర్ కాలేజీ నందు క్యాన్సర్ బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు సోమవారం నిర్వహించారు. క్యాన్సర్ కు సంబంధించిన వ్యాధులు వచ్చే సూచనలు ఉన్నవారికి ఈ మిషన్ ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేసి నిర్ధారణ చేయబడతాయి. దానివలన క్యాన్సర్ కు ముందస్తు జాగ్రత్తలు వహించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవడం కోసం ఈ క్యాంపులు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. దానిలో భాగంగా సోమవారం 90 మంది మహిళలు స్క్రీనింగ్ చేయించుకోవడం వలన ఒక నలుగురు మహిళలకు క్యాన్సర్ సింటమ్స్ తెలుసుకున్నట్లు డాక్టర్ కె.లక్ష్మీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపాటి వాసు, మారం సత్యనారాయణ, యర్రం రెడ్డి గాంధీ, బొంతు రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యమం ఉధృతం

-ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రెండు నెలలకు పైగా పని కల్పించమని పోరాటం చేస్తున్న విజయవాడ రైల్వేస్టేషన్ పారిశుధ్యం, వాటర్ ఫిల్లింగ్ కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని అందుకు మహిళా సంఘం ఐద్వా, సిఐటియు పూర్తి సహకారాన్ని అందిస్తుందని సిఐటియు శ్రామిక మహిళ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఏ.కమల, ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం కాంట్రాక్ట్ కార్మికులు విజయవాడ డిఆర్ఎం కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొని వారు మాట్లాడుతూ ఈ రోజుతో 75వ రోజుకు పోరాటం చేరిందని, అయినా గాని కాంట్రాక్టర్లకు మానవత్వం లోపించి మొండిగా వ్యవహారం చటాన్ని తప్పుపట్టారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన రైల్వేఅధికారులు నిర్లక్ష్యం వహించి కార్మికుల ఉపాధిని కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. ఈ ఇద్దరి చర్యలతో మహిళా కార్మికులు జీతాలు లేక నానా అవస్థలు, పస్తులు అనుభవించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే ఈ పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ మరియు ఐద్వా పశ్చిమ నగర కమిటీ, శ్రేయోభిలాషులు గురుమూర్తి, చినసుబ్బారావు, సత్యనారాయణ, కష్ణరాయలు ఆర్థిక సహకారంతో కాంట్రాక్ట్ కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏ. వెంకటేశ్వరరావు, ఈ.వి. నారాయణ, శ్రీను, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలోని వినాయక నవరాత్రులు సందర్భంగా వడ్డెర కాలనీలో విక్టరీ యూత్ ఆధ్వర్యంలో రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర కాలనీలోని విక్టరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ మంగళవారం రాత్రి అర్ధ వేలం పాట నిర్వహించి బుధవారం స్వామి వారి నిమజ్జనం చేస్తామని తెలిపారు.

చంద్రబాబుకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం అహర్నిశలు కుటుంబాన్ని సైతం వదులుకొని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసిన నారా చంద్రబాబునాయుడిని అక్రమ అరెస్టుకు మనస్తాపానికి గురై మౌలానా మహమ్మద్ అలీ మంగళవారం విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ. 2.92 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తులో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 22 రోజులకు నగదు: రూ. 2,92,28,842లు, బంగారం: 740 గ్రాములు, వెండి: 6 కేజీల 950 గ్రాములు భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్నారు. అలాగే విదేశీ కరెన్సీ: యుఎస్ఏ - 1822 డాలర్లు, హాంకాంగ్ - 110 డాలర్లు, కెనడా - 75 డాలర్లు, ఆస్ట్రేలియా - 70 డాలర్లు, యూరో- 25 యూరోలు, సింగపూర్ - 4 డాలర్లు, యూ కె- 5 పౌండ్లు, ఇంగ్లాండ్ - 5 పౌండ్లు, మలేషియా- 2 రింగెట్లు, ఒమాన్ - 100 బైసా, ఖతార్ - 16 దిర్హమ్స్, యుఎఇ- 275 దిర్హమ్స్, కువైట్ - 200.5 దినార్లు, ఇరాక్ - 20,000 దినార్లు భక్తులు సమర్పించుకున్నారు. ఆన్‌లైన్ ఈ - హుండీ ద్వారా రూ.89,193/-లు విరాళంగా భక్తులు చెల్లించుకొన్నారు. హుండీ లెక్కింపును ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కష, దేవాదాయ శాఖ అధికారులు ఎల్. సత్యవతి, సి..జయప్రకాశ్, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

సిపిఎం ప్రజాభేరి పాదయాత్ర

ప్రజాశక్తి- వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51, 53 డివిజన్లలో మంగళవారం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో పశ్చిమ నగర సమస్యల పరిష్కారం కొరకు ప్రజాభేరి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ డివిజన్లో వాటర్ ట్యాంక్ అభివద్ధి పనులు చేపట్టాలని. పేదలకు ఉచితంగా ఇళ్ళ ఇవ్వాలని, కొండ ప్రాంతం పట్టాల రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పశ్చిమలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని, నీటి మీటర్లు ఆపాలని, విద్యుత్తు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఈనెల 27వ తేదీన విజయవాడలో జరుగు వామపక్షాల ధర్నా జయప్రదం చేయాలని సత్యబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కమిటీ నాయకులు కె. సూరిబాబు, ఈ.వి. నారాయణ, ఎస్. సుబ్బారెడ్డి, పి. రాజు, డివిజన్ నాయకులు 51 పి. సూరిబాబు, ఆర్. శీను, కె. అంజిబాబు, జి. బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలు తెలుసుకుంటున్న బోయి సత్యబాబు

గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండలంలో ఆరోగ్యసిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం, జగన్నాథపురం, చట్టన్నవరం, జుజ్జూరు గ్రామాల్లోని 150 కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చట్టన్నవరం గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి విజయ పుల్లారావు దంపతులను ఆరోగ్య సిబ్బంది పరీక్షించి, జ్వరం, బి.పి, సుగర్‌లను పరిశీలించారు. అక్టోబర్ 3న చౌటపల్లి సచివాల యం పరిధిలో ప్రభుత్వ డాక్టర్స్‌చే ఉచితంగా అన్ని పరీక్షలు నిర్వహించి తగు మందులు ఉచితంగా అందించనున్నట్లు సిబ్బంది తెలిపారు. సచివాలయ పరిధిలోని చౌటపల్లి, చట్టన్నవరం గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం ప్రభావతి, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

ముగిసిన వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడలో మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సివిఆర్ ఫ్లై ఓవర్ దిగువున వున్న శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో మంగళవారం శక్తి పీఠం 13వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కాగా పది రోజులుగా ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పూర్ణాహుతితో విఘ్నేశ్వరుని పూజలు ముగిశాయి.

వేడుకల్లో పాల్గొన్న గయాజుద్దీన్‌ను సత్కరిస్తున్న ఉత్సవ నిర్వాహకులు

వినాయకచవితి పండుగ సందర్భంగా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, నగరంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లను జనసేన మైనార్టీ నాయకులు, విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దిన్ (ఐజా) మంగళవారం సందర్శించారు. ఆయా ప్రాంతాల్లోని వినాయకచవితి పందిళ్లలో వినాయకుడికి ప్రార్థనలు చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లకు సుమారు నాలుగు లక్షల రూపాయలను ఐజా విరాళాలుగా అందజేశారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్‌ను వినాయకచవితి నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గయాజుద్దీన్ మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు తమ తమ సాంప్రదాయ పండుగలను జరుపుకునేందుకు వీలుగా ప్రతిఏటా రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు ఆయా వర్గాల ప్రజలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు వివరించారు. ఆర్థిక సహకారం అందజేసిన ఐజాను పలు చవితి పందిళ్ల నిర్వాహకులు శాలువాలతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు.

అంగన్వాడీల అరెస్టులపై నిరసనలు

ప్రజాశక్తి - తిరువూరు : తమ సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో మహాధర్నా చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలపై పోలీసులు దాడిచేసి అక్రమంగా అరెస్టును ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు మంగళవారం తిరువూరులో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను అణచివేయటం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నా ప్రభుత్వం కళ్లు తెరిపించటానికి ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తున్నారే తప్ప మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** అంగన్వాడీ అక్రమ అరెస్టులను ఖండిస్తూ నందిగామ అంగన్వాడీలు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ ఏర్పడి 45 సంవత్సరాలు దాటిన అందులో పని చేస్తున్న అంగన్వాడీలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కొల్లి సరళ, వెంకట్రావమ్మ ,పార్వతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో నిరసన తెలుపుతున్న దృశ్యం

నందిగామలో నిరసన తెలుపుతున్న అంగనవాడీ కార్యకర్తలు

నగరాలకు గుర్తింపుపై హర్షం

ప్రజాశక్తి - భవానీపురం : అసెంబ్లీ వేదికగా నగరాల సామాజిక వర్గాన్ని రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బీసీలుగా పరిగణించాలని ప్రస్తావించి నగరాల కులస్తులకు ఓ గుర్తింపు తీసుకువచ్చిన మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావుకు నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పిళ్ళ సుజాత కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగరాల పెద్దలతో కలిసి నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పిళ్ళ సుజాత విలేకరుల సమావేశం నిర్వహించారు.

విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలి

మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద వామపక్షాల ధర్నాలో నేతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇంధన సర్దుబాటు చార్జీలు చార్జీల పేరుతో గత నాలుగు సంవత్సరాల 25 వేల కోట్ల రూపాయలు భారం వినియోగదారులపై వేసిందన్నారు. 2014 నుండి వినియోగదారులు వినియోగించుకున్న కరెంటుకు ఆనాడు బిల్లులు కట్టినా, 2,900 కోట్లు లోటు వచ్చిందని జనం నుండి 36 నెలల పాటు వసూలు చేయడానికి విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా అనుమతి పొందడం జరిగిందన్నారు. ఇటువంటి విధానం ఏ సరుకుకి ప్రపంచంలో ఈ పద్ధతి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ సవరణ బిల్లు వల్ల రాష్ట్రంలో దళితులకు పేదలకు అందుకున్న విద్యుత్తు సబ్సిడీలు పూర్తిగా రద్దు అవుతాయని, వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ కూడా మాయమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. థర్మల్ స్టేషన్లో ఉత్పత్తి చేసే విద్యుత్ కు కార్పోరేట్ కంపెనీ నుంచి కచ్చితంగా 20 శాతం విదేశీ బొగ్గు వాడాలని షరతులు పెట్టటం దుర్మార్గమన్నారు సిపిఐ కృష్ణాజిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి.తాతయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ట్రు ఆప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు విద్యుత్ సుంఖం పేరుతో ప్రజలపై ఎడాపెడా చార్జీల మాత మోగిస్తుందని, ప్రజలపై వేసే ఈ భారాలు వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 నుండి 2014 వరకు గత ప్రభుత్వం పెరిగిన యూనిట్ ధర వల్ల 28,835 కోట్లు అదనపు భారం వేసిందన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి.జ్యోతి మాట్లాడుతూ ప్రజలు ప్రత్యక్షంగా కట్టే బిల్లులే కాకుండా పంచాయతీ మున్సిపాలిటీలకు కరెంట్ బిల్లులు పెరిగిన పరోక్షంగా జనం కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వీటన్నిటికీ ముఖ్య కారణం విద్యుత్ సంస్కరణలే అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి అందించే విద్యుత్తు మొత్తం 30 సంవత్సరాల పాటు అదాని కంపెనీ సరఫరా చేసే విధంగా ఒప్పందం జరిగిందని విద్యుత్ స్మార్ట్ మీటర్లు తయారు చేసే సంస్థలను ప్రారంభించడం జరిగిందని ఈ నిర్ణయాల వల్ల అదానీ అంబానీలకు దోచిపెట్టడం, ప్రజలపై భారాల వేయటం ఈ ప్రభుత్వం యొక్క విధానాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బి.సుబ్రమణ్యం, సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గం కార్యదర్శి లింగం ఫిలిప్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, కల్లం వెంకటేశ్వరరావు, లక్ష్మణ స్వామి, నాగేంద్రం, జిల్లా నాయకులు బేతా శ్రీనివాసరావు, మాజేటి శ్రీనివాసరావు, టీ నరేష్, మూర్తి, ఎస్ నారాయణ, వై మధు, కరీముల్లా, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ధనశ్రీ, కౌలు రైతు సంఘం నాయకులు పి.రంగారావు, రాజేష్, కే శర్మ, సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు, సిహెచ్ జయరావు సిపిఐ నాయకులు విజయ్ కుమార్, గూడపాటి ప్రకాష్, కొండయ్య, నాగేశ్వరరావు, ఐద్వా మచిలీపట్నం కార్యదర్శి కే సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పారిశుధ్య కార్మికురాలు పద్మ మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్

భవానీపురం 43వ డివిజన్‌లో కాంట్రాక్ట్ ఆప్కాస్ శానిటేషన్ కార్మికురాలుగా చింతాడ పద్మ విధులు నిర్వహిస్తుంది. మంగళవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు బయలుదేరి మార్గమధ్యంలో తీవ్రమైన గుండెపోటుకు గురైన ఆమె రోడ్డు మీద పడి ప్రాణాలు కోల్పోయింది. కార్మికులకు వారాంతపు పూర్తి సెలవు లేకుండా తగినంత మంది కార్మికులు లేకపోవడం వల్ల పనిభారం పెరిగి విశ్రాంతి సక్రమంగా లేక తీవ్రమైన మానసిక, మనోవేదనలకు అనారోగ్యాలకు గురై గుండెపోటులతో మరియు యాక్సిడెంట్లలో చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్కిల్-1 గౌరవాధ్యక్షులు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పద్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల్ని కాలరాస్తూ కార్మికుల ఆరోగ్యాలతో, ప్రాణాలుతో ఆట్లాడుకునే మున్సిపల్ కార్పొరేషన్ పాలక వర్గం, అధికారులు వెంటనే స్పందించి ఆదివారం పూర్తి సెలవు కార్మికులకు షరతులు లేకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన కార్మికురాలు కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అలాగే జేఎన్ఆర్ హౌసింగ్, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని సత్యబాబు కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు విజయవంతం చేయాలని యుటిఎఫ్ కష్ణాజిల్లా కార్యదర్శి వెలమర్తి రవిబాబు పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక పోస్టర్‌ను స్థానిక గీతాంజలి హైస్కూల్లో యుటిఎఫ్ బాపులపాడు మండల శాఖ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఈ నెల 28న సాయంత్రం హనుమాన్ జంక్షన్ చేరుకుంటుందని రవిబాబు తెలిపారు. కష్ణాజిల్లా పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి జై లెనిన్ బాబు, అధ్యక్షులు బి కనకారావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మరీదు వరప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వరప్రసాద్, భగీరథ హాజరవుతారని రవిబాబు తెలిపారు. వచ్చే అక్టోబర్ ఒకటో తేదీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ కానూరు వేదికగా విజయవాడలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు జరుగుతాయని యుటిఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ ప్రసాద్, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు వీడిఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలోని అంగనవాడి సహాయకురాలు, మినీ అంగనవాడి కార్యకర్త పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపివో వి.భానుశ్రీ తెలిపారు. పెదపారుపూడి మండలం మహేశ్వరపురం సహాయకురాలు (ఎస్సీ), యలమర్రు 2 అంగనవాడి సహాయకురాలు (ఓసి), ఎంట్రప్రగడ (లక్ష్మీపురం) మినీ అంగన్వాడి (మైనార్టీ) పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు

ఉపాధ్యాయులు బోధనపై పట్టు సాధించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-పమిడిముక్కల: ఉపాధ్యాయులు విద్యా బోధనపై పట్టు సాధించాలని ఎంఇఒ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పమిడిముక్కల, తాడంకి, మేడూరు పాఠశాలల్లో కాంప్లెక్స్ నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం బోధించడానికి ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి టీవీలో ప్రసారమయ్యే విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తెలుగుకు సబంధించి నీతి సూత్రాలు, పురాణ గాథలు, చరిత్రపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కేశవ నారాయణ, గాయత్రి, ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్బంధం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం

కార్మిక సంఘాల నిరసనలో నేతలు

విజయవాడ: అంగన్వాడీలపై నిర్బంధం, అక్రమ అరెస్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం అంగన్వాడీలు తలపెట్టిన ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అడ్డుకోవడం, నిర్బంధాలు, అరెస్టులను నిరసిస్తూ విజయవాడ లెనిన్ సెంటర్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగించిందన్నారు. మహిళలు అని కూడా చూడకుండా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేసి రాత్రి వరకు కళ్యాణ మండపాలు, పోలీస్‌స్టేషన్లలో జైల్లో ఖైదీల్లా బంధించటం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని హరిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందన్నారు. అంగన్‌వాడీలు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, అధికారులు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగటం తప్పా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను వారితో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలార్ మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తామని అనుమతి అడిగినా ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల్ని అడ్డుపెట్టుకొని నిర్బంధ చర్యలకు దిగడం సరికాదన్నారు. ఎఐటియుసి జిల్లా నాయకులు సాంబశివరావు మాట్లాడుతూ అంగన్వాడీల కోర్కెలు న్యాయబద్ధమైనవన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎ.కమల, నగర నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, ఇవి నారాయణ, చౌదరి, ఎం.సీతారాములు, ఎం.బాబురావు, వై.సుబ్బారావు, టి.ప్రభుదాసు, కోటిబాబు, ఎం.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎసి వితరణ

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని పాత నడకుదురుకు చెందిన కళ్లేపల్లి వెంకటేష్ శ్రీ పథ్వీశ్వర స్వామివారికి మంగళవారం ఎసి బహూకరించారు. ఇటీవల వెంకటేషుకు మెక్సికో దేశంలో ఉద్యోగం వచ్చింది. దీంతో వెంకటేష్ తల్లిదండ్రులు కళ్లేపల్లి వెంకటేశ్వరరావు - లక్ష్మి దంపతులు రూ.50 వేలు వ్యయంతో ఏసీ బహుకరించారు. ఏసీని వెంకటేష్ గ్రామ సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు చేతులమీదుగా ఆలయ వేద పండితులు మామిళ్లపల్లి పథ్వికి అందచేశారు. దాతలను ఆలయ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు అభినందించారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం ఫిర్యాదు మేరకు సర్పంచుల నిధులు దారి మళ్లింపుపై బందరు మండలం పెదయాదర గ్రామ పంచాయతీని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ సెక్రటరీ విజయ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ పంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఒఎస్ వి.నాగేశ్వర నాయక్, గ్రామ సర్పంచ్ గల్లా తిమోతి పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలను గడువులోగా పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలను గడువులోగా పూర్తి చేయాలని తహశీల్దార్లకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సూచించారు. డిఆర్వో పి వెంకటరమణ తో మంగళవారం కలెక్టరేట్ నుండి మండలాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆలస్యంగా నమోదైన జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ పెండింగ్ ఎక్కువగా ఉంటున్నాయని, సత్వరమే క్లియర్ చేయాలి అన్నారు. రి సర్వేకు సంబంధించి పెండింగ్ స్టోన్ ప్లాంటేషన్ నూరు శాతం పూర్తి చేయుటకు బుధవారం మెగా డ్రైవ్ నిర్వహించుటకు తాసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం జగనన్నకు చెబుదాం పిటిషన్ గడువులోగా పరిష్కరించాలన్నారు. పిటిషన్ దారునితో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి, సమస్య పరిశీలించి, తగిన విచారణ నిర్వహించి, అర్జీ దారునికి సంతప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు. సింగిల్ లైన్ ఎండార్స్మెంట్ వల్ల రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉంటుందని, వివరణాత్మకంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఈనెల 30వ తేదీ నుంచి జిల్లాలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణకు సంసిద్ధం కావాలన్నారు. ఆయా పీహెచ్సీలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ల పరిధిలో వైద్యులతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు కూడా మెడికల్ క్యాంపుల్లో పాల్గొని వైద్య సేవలు అందిస్తారని మెడికల్ క్యాంపులు విజయవంతం గావించాలని తెలిపారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మాణానికి సంబంధించి గ్రామ సచివాలయ, ఆర్ బి కే, హెల్త్ క్లినిక్ భవనాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ జి గీతాబాయి, కలెక్టరేట్ ఏవో రాధిక, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పంచాయతీరాజ్ ఎస్ఇ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న జెసి అపరాజితసింగ్

మొబైల్ కోర్టులో పలువురికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ కోర్టు న్యాయమూర్తి వి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టు నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించిన మొత్తం 16 మందిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కేసులు నమోదు చేసి మొబైల్ కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. దీంతో న్యాయమూర్తి విజయ్‌కుమార్ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించిన వారికి రూ.6,260 మేర జరిమానా విధించారు.

మొదటిపేజీ తరువాయి

'బొబ్బర'తో బెంబేలు

ఇలాంటి పరిస్థితిని చాలా మంది రైతులు ఎదుర్కొంటున్నారు. ఉద్యానవన, వ్యవసాయ అధికారులు స్పందించి పొలాలను పరిశీలించాలని, మిర్చి సాగుకు, తెగులు నివారణకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

సందర్భంగా వారు మాట్లాడుతూ బొబ్బర తెగులుతో మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఏ.కొండూరు మండలంలో 4 వేల ఎకరాల్లో మిర్చి వేయగా, 80 శాతం ఎకరాల్లో బొబ్బర తెగులు బారిన పడ పంట పూర్తిగా దెబ్బతిన్నదని తగెలిపారు. ఇప్పటికే ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు రైతులు అప్పులు చేసి మరీ పెట్టుబడిగా పెట్టారని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనకు పంపి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యసాయ కార్మిక సంఘం నాయకులు పానెం ఆనందరావు, సిటిఐయు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, బాధిత రైతులు పాల్గొన్నారు.

అనుమానం వస్తే పెరికివేయండి

మించి కాంప్లెక్స్ ఎరువులు వాడటం వలన భూమిలో భాస్వరం ఎక్కువ అవుతోందన్నారు. దీంతో సూక్ష్మ పోషకాలు అందక మొక్క బలహీన పడుతున్నట్లు వివరించారు. వైరస్ వ్యాప్తికి వాహకాలుగా ఉన్న తెల్ల దోమ, తామర పురుగు ఉధతిని గమనించేందుకు పసుపు, నీలం రంగు కలిగిన జిగురు అట్టలను పెట్టాలన్నారు. ప్రతి ఎకరాకు 30 నుండి 40 వరకు ఏర్పాటు చేస్తే మంచిదన్నారు. తెల్ల దోమ ఉధతిని అరికట్టేందుకు పైరిప్రాక్సిఫెన్ (లానో) 10 శాతం ఈసీ ఎకరాకు 200 మిల్లీ లీటర్లు లేదా స్పైరో మిసిఫెన్ 29.9 శాతం ఎస్‌సి ఎకరాకు 200 మిల్లీ లీటర్లు లేదా అఫిడోపైరోపెన్ 5 శాతం (సెఫీనా) ఎకరాకు 400 మిల్లీ లీటర్ల పిచికారీ చేయాలన్నారు. పురుగుమందులను మార్చి మార్చి వేప నూనెతో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

చేసి 38 శాతం మాత్రమే ప్రగతి సాధించారని వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.7,800 కోట్ల లక్ష్యానికిగాను రూ.4,201 కోట్లు మంజూరు చేశారన్నారు. పాడిరైతులు పాడిపశువులను కొనుగోలు చేసుకొనేందుకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలను మంజూరు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు త్రిఫ్ట్ రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకర్లు ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ కె. ప్రియాంక, యూబీఐ రీజనల్ అధికారి ఐఎస్ఎస్ మూర్తి, ఆర్బీఐ ఎజియం ఎం.జడ్. రెహ్మాన్, నాబార్డ్ డిడియం మళింద రెహ్మాన్, యుకో బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎంవి రామిరెడ్డి, పంజాబ్ బ్యాంకు ఎజియం మహెూజ్ కుమార్, కేడిసిసి బ్యాంకు డిజిఎం పి.వరలమ్మ, సప్తగిరి గ్రామీణ బ్యాంకు చీఫ్ మేనేజర్ ఎంవి రెడ్డి, యాక్సిస్ బ్యాంకు సీనియర్ మేనేజర్ పి.కపాజి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి విద్యాసాగర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాతి మండపాల తొలగింపు

విషయం తెలిసిందే. ఇలా అనాలోచిత నిర్ణయాల వల్ల దేవస్థానం సొమ్మును వృధాగా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొద్దిరోజుల్లో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనకదుర్గానగర్‌లో రాతి మండపం తొలగింపు చేపట్టడంలో ఆంతర్యం ఏమిటో తెలియాల్సి ఉంది. కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసేముందు దేవస్థానం అధికారులు ముందూ వెనుకా ఆలోచించాలని పలువురు సూచిస్తున్నారు.

కట్టలేరుపై వంతెన నిర్మించాలి

తరచూ రాకపోకలు సాగించే తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, ఎ.కొండూరు పోలీస్ మండలాలకు చెందిన 26 మంది సిపిఎం నేతలను, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని పోలీసుస్టేషన్లకు తరలించి నిర్బంధించారు. అరెస్టయిన వారిలో సిపిఎం గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, నాగరాజు, తిరువూరు పట్టణ నాయకులు పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, బి.వెంకటేశ్వరరావు, చప్పిడి సురేష్, సిహెచ్.సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎస్‌వి.భద్రం, గొల్లమండల తండా సర్పంచ్ డి.రాముడు తదితరులు ఉన్నారు. తిరువూరు స్టేషన్లో ఉన్న నేతలను సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.సిహెచ్. సుప్రజ పరామర్శించారు. నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిలో ఇంకా సిపిఎం గంపలగూడెం మండల నాయకులు చెరుకు వీరారెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం, వడ్డెరపు మాధవరావు, బండి వీరబాబు, మీసాల గోపాలకష్ణ, ఎం.కుటుంబరావు, బి.శివరామకష్ణ, ఎస్‌జె.చారి, ఎ.కొండూరు మండల నాయకులు పి.ఆనందరావు, ఎస్.రామకష్ణారెడ్డి, నాయకులు బి.గోపిరాజు, విస్సన్నపేట మండల నాయకులు పులిబల్ల ఏడుకొండలు, గద్దల రామకష్ణ, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కార్యకర్త ఎం.చింతయ్య తదితరులు ఉన్నారు. ఎ.కొండూరు స్టేషన్లో ఉన్న నేతలను సిపిఎం నాయకులు చిన్న దుర్గారావు, బి.బిచ్చ, ఎ.అమ్మిరెడ్డి పరామర్శించారు.

విస్సన్నపేటలో అరెస్టయిన సిపిఎం నేతలు

కిట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ ఢిల్లీ రావు

ప్రజాశక్తి - మైలవరం

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు సూచించారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నెలరోజుల పాటు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అవసరమైన వైద్య సహాయం అందిస్తామన్నారు. ఇంటి వద్దకే వైద్య సిబ్బంది వచ్చి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్య సహాయం అందించే కార్యక్రమం చేపడతారని తెలిపారు. మండలానికి ఒక గ్రామం చొప్పున ప్రతిరోజూ వైద్య శిబిరాలు జరుగుతాయని, ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఇద్దరు పిహెచ్‌సి వైద్యులు పాల్గొంటారని తెలిపారు. 162 రకాల మందులతోపాటు 18 రకాల శస్త్ర చికిత్సల వస్తువులు 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిపై ప్రత్యేక దష్టి పెట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముందుగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఇందుమతి, ఎంపీడీవో అనురాధ, సిడిపిఓ కే పుష్పలత, డాక్టర్ మాధవి, ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, సర్పంచి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం, గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్‌విఎస్ కళ్యాణ్ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్మిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. గుండె, కిడ్నీ, కళ్ళు, ఎముకలు, దంతములకు సంబంధించిన వ్యాధులకు అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు.

దస్తావేజులు పోయినవి

మైలవరం గ్రామ కాపురస్తులు, మారెడ్డి రవీంద్రరెడ్డి, తండ్రి : సత్యనారాయణరెడ్డి అను నాకు ఆర్.ఎస్.నెం. 10-2సి-1లో 1.15 శెంట్లు వ్యవసాయభూమి దస్తావేజు నెం. 5538/2007 నా స్వాధీనంలో కలదు. ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలో పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
మారెడ్డి రవీంద్రరెడ్డి,
తండ్రి : సత్యనారాయణరెడ్డి,
మైలవరం మండలం, మైలవరంగ్రామం,
ఎన్‌టిఆర్‌జిల్లా. సెల్ : 70327 88472

IN THE COURT OF THE 14TH ADDL. DISTRICT JUDGE CUM ADDL. FAMILY JUDGE AT VIJAYAWADA

G.W.O.P No.28/2023

Between:
Ala Padma Jyothi, W/o. Ala Venkata Srinivasa Rao, D.No.61-7/8-5/4, Garikapati Vari Street, 2nd Line, Netaji Road, Krishna Lanka, Vijayawada-13 .... Petitioner

AND

Ala Venkata Kanaka Durga Vaishnavi, D/o. Ala Venkata Srinivasa Rao, D.No.61-7/8-5/4, Garikapati Vari Street, 2nd Line, Netaji Road, Krishna Lanka, Vijayawada-13.
... Respondent.

పై నెంబరు Petition Ala Venkata Tejaswi, ala Venkata Dhanalakshmi Madhavi, D/o. Ala Venkata Srinivasa Rao మైనర్స్ అయినందున మైనరు తరపు గార్డియన్‌గా Ala Padma Jyothi ఈ దిగువ షెడ్యూలు దాఖల స్థిరాస్తిని విక్రయించి మైనర్స్ శ్రేయస్సు కోరి వారి అభివృద్ధి కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని పై కోర్టులో పై నెంబరు పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయించుటకు ఎవరికైనా, ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకునే నిమిత్తము పై కోర్టు వారి ఎదుట ది. **19-10-2023**వ తేదీ ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేవని రికార్డు చేసి తదుపరి ఉత్తర్వులు జారీ చేయవలెనని యిందుమూలముగా తెలియచేయడమైనది. **Schedule:** Krishna District, within the area Balaji Nagar, Krishna Lanka, Vijaya wada, N.T.R. District. R.S. No.38/2A, Plot No. 141, Municipal Ward No.32/2, Old Assess ment No.33700A/30, New Assessment No. 254973, D.No.61-7/8-6, with and extent of 55.5 Sq.yards of open house site to being bounded by East: 30 ft. Road, South: Earlier Property sold to Chandu Venkata Sujatha, West: Property of Anjaneyulu, North: Prope rty of Pullaiah. with in the above boundaries an extent of 55.5 sq.yards of house site including RCC Daba of ground floor and RCC Roofed Shed at first floor with all rights and easements.

K. Mani Kumar, K. Arun Kumar
Advocates
Vijayawada. Cell: 9391340034

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT, AVANIGADDA

EA No. 32/2020 in EP No. 34/2019 in OS No. 12/2012

Between :
Sri Subrahmanyeswara Swami Vari Temple Mopidevi, Rep by its EO and AC Mobidevi ....Petitioner / DHR
1) Nimmakuri Sarojanamma (died)
2) Nimmakuri Srinivasa Rao
3) Nimmakuri Lakshmi Ramadevi @ Seethamma
4) Nimmakuri Uma Vani @ Manikyam
... Respondents / praposed LRs of 1st JDR

To,
Nimmakuri Uma Vani @ Manikyam
D/o Late Nageswara Rao, R/o Kondapalli (V), Ibrahimpatnam Mandal, Krishna Dist.

పై నెంబరు ఇ.ఎ.లో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా ది.29-9-2023 సంవత్సరం నాటికి వాయిదా వున్నది. సదరు వాయిదారోజున పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల కోర్టువారికి తెలియపరచబడును. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

అవనిగడ్డ
ది.25-9-2023 ఇట్లు
సనకా రఘురామప్రసాద్ బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ : **99499 88835.**

ప్రకటన

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్ నెం. 182/2023

బిట్వీన్:
భీమవరపు సుబ్బారెడ్డి ...వాది
మరియు
యరమల పరమేశ్వరరెడ్డి, S/o. రామిరెడ్డి
హిందువు, వయస్సు 47 సం.లు, వ్యాపారం
కేరాఫ్ వేమిరెడ్డి రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ యం.డి.ఓ.,
సిటీకేబుల్ రామకృష్ణ ఇంటి దగ్గర, శాంతినగర్
తిరువూరు, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా
...... ప్రతివాది

పై నెంబరు దావా వాది ప్రతివాదిపై దావా ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారు హాజరు అగు నిమిత్తం సమన్లు పంపించి యుండగా, సమన్లు అందియుండలేదు. ప్రతివాది పైకోర్టులో హాజరు అగుటకు శ్రీ కోర్టు వారు వాయిదా ది. 10-10-2023వ తేదీన వేసియున్నారు. కావున ప్రతివాది పై కోర్టులో ది.10-10-2023వ తేదీన వ్యక్తిగతంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ, హాజరై, వాదనలు తెలియపరచగ లరు. లేనియెడల శ్రీ కోర్టు వారు ప్రతివాది పరోక్షంగా దావా తీర్మానించుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి
అత్తునూరు ప్రభాకరరెడ్డి, బి.ఎస్.సి, బి.యల్
అడ్వకేట్, తిరువూరు
ఎన్టీఆర్ జిల్లా.
సెల్.**9440989132**

10వ తరగతి టి.సి. పోయినది

పమిడిముక్కల మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన కొండవీటి సువర్ణరాజు, S/o బిక్షంకు చెందిన 10వ తరగతి టి.సి. పోయినది. మంటాడ నుండి కృష్ణాపురం ఆటోలో ప్రయాణం చేస్తుండగా 10వ తరగతి టి.సి. ఎక్కడో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
కొండవీటి సువర్ణరాజు, S/o బిక్షం,
కృష్ణాపురం గ్రామం, పమిడిముక్కల మండలం,
కృష్ణాజిల్లా. సెల్ : **9293179107**

మహారాజశ్రీ గౌరవనీయులైన SS, ST (POA)Act, మరియు 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు విజయనగరం

A.S.90/2019

Between:
శ్రీమతి సరగడ తోటమ్మ (Died) మరియు ఇతరులు .....అప్పిలెంట్స్/రెస్పాండెంట్స్/డిక్రీహోల్డర్సు
మరియు :
కిలిమి పార్వతి మరియు ఇతరులు .....రెస్పాండెంట్స్/ క్లయిమ్ పిటిషనర్సు/జడ్జిమెంట్ హోల్డర్సు

To
రెస్పాండెంట్ నెం.5 : శ్రీమతి శీరపు పద్మా, W/o లేటు రెడ్డి, హిందూ, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, కొత్తపేట, విజయవాడ, కృష్ణజిల్లా.
రెస్పాండెంట్ నెం.6 : శ్రీమతి బసవ రత్న @ వెంకటలక్ష్మి, W/o లేటు శ్రీనువాస్, హిందూ, సుమారు 47సం॥రాలు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా.
రెస్పాండెంట్ నెం.8 : రిక్క శంకరరెడ్డి, S/o లేటు రామారావు, హిందూ, వయస్సు 43సం॥రాలు, కొత్తపేట, విజయవాడ పట్టణం, కృష్ణా జిల్లా.

పై నెంబరు కలిగిన కేసును వాదులు/ అప్పిలెంట్స్/ రెస్పాండెంట్స్/డిక్రీ హోల్డరు మీపై దాఖలు చేసియున్నారు. కావున పై నెంబరు గల అప్పిల్‌లో మీ హాజరు నిమిత్తం **తేది 13-10-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆ దినము మీరు స్వయంగా గాని, ప్లీడరు/వకీలు ద్వారా గానీ **ఉదయం గం॥ 10-30ని॥**లకు సదరు కోర్టులో మీరు హాజరు కావలెను. అట్లు కాని యెడల శ్రీ కోర్టువారు చట్టపరంగా మిమ్ములను పరోక్షముగా తీర్మానించెదరని శ్రీ కోర్టువారు చట్టపరంగా తెలియజేయడమైనది.

కె.కామేశ్వరరావు
అడకేట్, విజయనగరం,
సెల్ : 9640014321

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT

A.A.C.F. No.365 /2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Tuni Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Dadala Sasi Kumar **& Others** **...Opponents**

Notice to Opponents 3 & 5
3. Kollapu Vijaya Bhaskara Rao, S/o. Naganna, Hindu, aged 50 Years, Employee, School Assistant. Z.P.P.High School, V.Kothuru, Tuni Mandal, R/o.D.No.5-45-10. Teachers Colony, Veeravarapupeta, Tuni, E.G.Dist. **(Opponent-3)**
5. Dadala Srinivas, S/o..Chantabbai, Hindu, aged 43 Years, Employee, Assistant Executive Engineer-Civil, A.P GENCO, Vijayawada, R/o.Flat No.202, Kamala Residency. Gaddetivari Street, Currency Nagar, Vijayawada, Krishna District. **(Opponent-5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023

MD. M.CHISTI.,
Advocate
KAKINADA

బాలిక హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి

ఎపి వడ్డెర వృత్తిదారుల సంఘం డిమాండ్

మాట్లాడుతున్న వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ: చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలరావు పోరానికి చెందిన భవ్యశ్రీని అతి కిరాతకంగా మానభంగం చేసి హత్య చేసిన నలుగురు యువకుల్ని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ వృత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శివనాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శివ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మైనర్ బాలిక భవ్యశ్రీ అదృశ్యంపై పోలీసులు పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతోనే ఈ హత్య జరిగిందన్నారు. గణేష్ నిమజ్జనంలో మృతదేహం బయటపడే విషయాన్ని చూస్తుంటే మొన్న మణిపూర్‌లో జరిగిన ఘటన మాదిరిగా ఉందన్నారు. బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. అంతేకాకుండా హత్య చేసిన నలుగురు యువకుల్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ ఉపాధ్యక్షులు బండి శ్రీను, పల్లపు దుర్గారావు, సహాయ కార్యదర్శి బత్తుల నాగరాజు, తమ్మిశెట్టి నాగ తదితరులు పాల్గొన్నారు.

హోర్డింగ్‌ల ఏర్పాటును అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అక్టోబర్ ఒకటో తేదీ నుండి అవనిగడ్డలో చేపట్టబోయే వారాహి విజయ యాత్ర కార్యక్రమం నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు హోర్డింగులు ఏర్పాటు చేసేందుకు సిద్ధపడుతుండగా ఆర్అండ్‌బి అధికారులు పోలీసులతో కలిసి అడ్డుకున్నారు దీనితో ఆ పార్టీ కార్యకర్తలు కూడా ఎదుర్కోవడంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది హోర్డింగులు ఏర్పాటు చేయడానికి అనుమతి లేదంటూ ఆర్ అండ్ బి అధికారులు వాటిని తీసివేయడానికి సిద్ధపడటంతో పార్టీ నాయకులు కూడా గట్టిగా ఎదుర్కొని నిలబడడంతో అధికారులు తొలగించే ప్రయత్నాన్ని విరమించుకొని వెనక్కి వెళ్లారు. ఈ సంఘటన అవనిగడ్డ అమెరికన్ ఆసుపత్రి ఎదురుగా జరిగింది. అన్ని రాజకీయ పార్టీలవారు ఆ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేసుకుంటుండగా ఆర్అండ్‌బి వారు మాత్రం జనసేన వారిని అడ్డుకోవడం చర్చనీయాంశమైంది.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-పెదపారుపూడి: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మసిముక్కు శివ నాగమణి అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శివ నాగమణి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిరు ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే మంచి పోషక విలువలు ఉంటాయని వాటి ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు .అంతేకాకుండా అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందన్నారు.

పెదపారుపూడిలో...

చల్లపల్లిలో...

చిన్నారులను కూడా అంగన్వాడీలకు పంపించి అంగన్వాడీల ద్వారా అందించే పోషక ఆహారాన్ని తీసుకోవాలన్నారు అనంతరం పోషక మహా పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు తల్లులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** చల్లపల్లిలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో మాత సంరక్షణ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆదిలక్ష్మి, పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు పాల్గొని పోషకాహారం, చిరుధాన్యాల ప్రయోజనాల గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్. ఆదిలక్ష్మి ,పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు సచివాలయం మహిళా పోలీసులు ఎస్. నాగలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

200 మందికి అన్నసంతర్పణ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం 200 మందికి అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. దానిలో భాగంగా ఏపూరుకు చెందిన దాత బెజవాడ వెంకట నాగేంద్ర, వేంకటేశ్వరమ్మ దంపతులు అన్న వితరణకు సహకారం అందించి 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలను ఇ.ఓ, కూచిపూడి శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నెరసు భూషణం, ఈవో కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నసంతర్పణలో పాల్గొన్న ప్రజలు

సమగ్ర శిక్ష ఎపిసిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్ష నూతన ఇంఛార్జి ఎపిసిగా బాధ్యతలు చేపట్టిన ఫణి దూర్జటిని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ జేఏసీ జిల్లా నాయకులు మంగళవారం ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఆర్ట్,క్రాఫ్ట్,పి ఈ టి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎపి సి దృష్టి కి తీసుకెళ్లారు. పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ స్ సమయ పాలన ఆఫ్ డే ఆర్డర్ ఉన్న కొంత మంది ప్రధానోపాధ్యాయులు రోజు మొత్తం పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. అలాగే రిక్వెస్ట్ బదిలీలు లో మిగిలి పోయిన వారిని కూడా దగ్గర పాటశాల లో సర్దు బాటు చేయాలని.ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మొదలైన సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం అందజేశారు. ఏపి సి ని కలిసిన వారిలో ఉద్యోగుల జె ఏ సి వైస్ చైర్మన్.పి టి ఐ స్టేట్ ప్రెసిడెంట్ సి హెచ్ ఎన్ దేవేంద్ర రావు, జిల్లా అధ్యక్షురాలు వనజ. నాయకులు సుజాత.శ్రీదేవి.సూర్య కళ.ఉద్యోగులు కల్పన.విశాలాక్షి.తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు ప్రణాళిక అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు: జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవరుచుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎం.కోటేశ్వరరావు అన్నారు. లైఫ్స్కిల్స్ - ఏకాగ్రత, లైఫ్స్కిల్స్ - కెరీర్ ప్లానింగ్ అనే అంశముపై ఏజీ అండ్ఎస్ జీఎస్ కళాశాల ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని అతిథి ప్రసంగం చేశారు. విద్యార్థి దశనుండి జీవితంలో సాధించవలసిన లక్ష్యాలను సాధించేదుకు స్పష్టమైన ప్రణాళిక అవసరమని సూచించారు. లక్ష్యాలను సులభమైన మార్గంలో సాధించేందుకు సూచనలు చేశారు. ఆలోచనా విధానాన్ని మార్చుకుంటే అద్భు తమైన విజయాలు సాధించవచ్చన్నారు. కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న జీ-20 యూనివర్సిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ, ఆంగ్ల శాఖాధిపతి బి.బుల్లిబాబు పాల్గొన్నారు.

టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి అధినేత చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 14వ రోజు రిలే నిరాహారదీక్షలను రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణ, నందివాడ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివ, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీషరీఫ్, ముళ్ళపూడి రమేష్ చౌదరి,మజ్జాడి నాగరాజు, అంగడాల వీర్రాజు, రేమల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి నేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం నందివాడ మండలం ఒద్దులమెరక, చేదుర్తిపాడు గ్రామాలలో కొవ్వొత్తుల ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒద్దులమెరక నుంచి టిడిపి నాయకులు పెద్దిపోయిన శివ, పుట్టి నాంచారయ్య, నేరసు వీరరాజు, గొర్రిపర్తి బోస్, కొలుసు శ్రీనివాసరావు, పెద్దిబోయిన రమేష్, చేదుర్తిపాడు నుంచి ఉమా మహేశ్వరరావు, ఈళ్ల రవీంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలకు నిరసనగా మంగళవారం మచిలీపట్నం రాజుపేట కొత్త మస్జిద్ సెంటర్‌లో క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి 'బాబుతో నేను' కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజాని, కృష్ణాజిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి రాయపూడి చిన్ని, మహమ్మద్ ఆరిఫ్, ఫహీమ్, షేక్ నిజాం, షేక్ మౌలాలి పాల్గొన్నారు. **అవనిగడ్డ:** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అవనిగడ్డ పార్టీ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం దీక్షలలో నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం నాయకులు కూర్చున్నారు. మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. చంద్రబాబుతో పాటు లోకేష్, అచ్చెంనాయుడులను అరెస్టు చేసి జైలుకు పంపాలని జగన్ కుట్రలు చేస్తున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. అవనిగడ్డలో టీడీపీ రిలే దీక్షల శిబిరాన్ని ఉమా సందర్శించి మాట్లాడుతూ ఎంతమందిని జైలులో పెట్టినా టీడీపీ కార్యకర్తలు బెదిరేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, యాసం చిట్టిబాబు, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను గౌరవిస్తూ వారి పోరాటాల నుండి స్ఫూర్తిని అలవరచుకోవాలని మండల విద్యాశాఖాధికారి సురేష్ విద్యార్థులకు సూచించారు. వీరవల్లి హైస్కూల్లో మంగళవారం ఆజాదీకా అమృతోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన నాభూమి, నాదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థులు జాతీయ నాయకుల చిత్రపటాలను, జాతీయ జెండాను చేబూని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మట్టికలశంపై విద్యార్థులతో కలిసి ఎంఈఓ, ఉ పాధ్యాయులు పంచప్రాణ ప్రతిజ్ఞ చేశారు. దేశాభివృద్ధికి, భారతీయ సాంస్కృతి వారసత్వాన్ని కా పాడేందుకు సదా సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ నైతిక విలువలతో కూడిన విద్యాభ్యాసం ద్వారా. ఉన్నతశిఖరాలను అధిరోహించేందుకు ఆజాదీకా అమృతోత్సవ్ లాంటి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు రమణగోపాల్, లక్ష్మణరావు, కృష్ణారావు, కాంతి, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఫొటోలతో విద్యార్థులు

బైక్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సరికొత్త బజాజ్ ఆటో 150సిసి, పల్సర్ ఎన్150 బైక్ అవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత విలువైన ద్విచక్ర వాహన, త్రీ-వీలర్ కంపెనీగా ఖ్యాతి గడించిన బజాజ్ ఆటో, సరికొత్త పల్సర్ ఎన్150ని విడుదల చేసినట్లు బజాజ్ ఆటో ప్రెసిడెంట్ సారంగ్ కనాడే తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద గల వరుణ్ బజాజ్ షోరూంలో మంగళవారం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరిస్తున్న పల్సర్ పోర్ట్‌ఫోలియోకు సరైన జోడింపుగా పల్సర్ ఎన్ 150 నిలుస్తుందన్నారు. ఇది గత 18 నెలలుగా సంచలనాత్మక ఆవిష్కరణలను చూసిందనీ, ఇందులో అతిపెద్ద పల్సర్ ఎన్250, అద్భుతమైన రీతిలో విజయవంతమైన పల్సర్ ఎన్160 ఉన్నాయని అన్నారు. అత్యధికంగా అమ్ముడైన స్పోర్ట్స్ బైక్ కుటుంబం, పల్సర్ ఎన్150తో విలువైన నూతన ప్రవేశాన్ని చూసిందని తెలిపారు.. ఇది పల్సర్మానియాక్స్ సైన్యాన్ని నిలుపుకుంటామంటూనే కొత్త వాటిని జోడిస్తామనే వాగ్దానం చేస్తుందని బజాజ్ ఆటో మోటార్‌సైకిల్స్ ప్రెసిడెంట్ సారంగ్ కనాడే పేర్కొన్నారు.

వన్ వెయిట్ లిఫ్టింగ్‌లో పథకాలు సాధించిన ఎల్బీఆర్సీ విద్యార్థినులు

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - మైలవరం : కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన ఉమ్మడి కష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చి పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.అప్పారావు ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఒక రజితం, నాలుగు కాంస్య పతకాలను సాధించి సత్తాచాటి కళాశాల ప్రతిష్టను ఇనుమడింపజేశారని ఆయన తెలిపారు. ఈ నెల 25న ఉమ్మడి కృష్ణాజిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ స్మారక జిల్లా స్థాయి పురుషులు, మహిళలు ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు ఏ.తేజశ్విని 81ప్లస్ కేజీల విభాగంలో వెండి పతాకాన్ని, డి.జాహ్నవి 81 కేజీల విభాగంలో రజత పతాకాన్ని, 49 కేజీల విభాగంలో కె.పల్లవి రజత పతాకాన్ని, 59 కేజీల విభాగంలో బి.హర్షిణి రజత పతాకాన్ని,71 కేజీల విభాగంలో కె.అనూష రజత పతాకాన్ని సాధించి విజయకేతనం ఎగురవేశారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన అసిస్టెంట్ పి.డి.బేబీ రాణిని, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాడిపతి డా.రాజ్ కుమార్‌ను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకేతర సిబ్బంది సహచర విద్యార్థులు అభినందించారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు సిద్ధార్థ స్కూల్‌లో సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆచార్య దేవో భవ అంశం మీద 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు మంగళవారం నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. సత్య సాయి సేవా సమితి కన్వీనర్ డి.ప్రభాకరరావు, సభ్యులు నాళ్ళ సీతారత్న కుమారి, తెలుగు భాషా సమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు, కరెస్పాండెట్ యు.చక్రపాణి పాల్గొన్నారు.

నాటిక పోటీలు ప్రారంభం

సందేశాత్మకంగా సాగిన ప్రదర్శనలు

మాట్లాడుతున్న సినీనటులు వై.ఎస్.కృష్ణేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగు రాష్ట్రాల స్థాయి కాలేజీ, యూనివర్శిటీ విద్యార్థుల నాటిక పోటీలు స్థానిక చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమధుర కళానికేతన్, జాషువా సాంస్కృతిక వేదిక, ఆంధ్రనాటక కళాసమితి, సిద్ధార్థ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో 26, 27, 28 తేదీలలో తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన 7 నాటికలను ప్రదర్శిస్తున్నారు. మంగళవారం సిద్దార్థ మహిళా కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన 'ఇంకానా' అనే నాటిక ప్రేక్షకులను కట్టిపడేసింది. సమాజంలో మహిళల సమస్యలపై చాలా అర్థవంతంగా ఈ నాటికను ప్రదర్శించారు. 'దంతవేదాంతం' అనే నాటికను విశాఖపట్నం వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు, 'ఊసరవెల్లి' అనే నాటికను హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ నాటక ప్రవక్త, సినీనటులు వై.ఎస్.కృష్ణేశ్వరరావు మాట్లాడుతూ మొదటి ప్రయత్నంతోనే యువకులలో నాటికల పట్ల ఉన్న జిజ్ఞాసను వెలికితీయడానికి జాషువా సాంస్కృతిక వేదికచేసిన ప్రయత్నాన్ని అభినందించారు. నాటకం సామాజాన్ని అధిక్షేపిస్తుంది, ప్రశ్నిస్తుంది, లాలిస్తుంది, బుజ్జగిస్తుంది, శాసిస్తుంది అన్నారు. అందుకనే నాటకం ఈ సమాజంలో చాలా విలువైందన్నారు. నాటకంలో కవి ఏమిచూస్తే ప్రజలు అదిచూస్తారని అన్నారు. అందువల్ల కవులు సమాజం అభివృద్ధికోసం చూస్తున్నారా ? లేదా సమాజ తిరోగమనంకోసం చూస్తున్నారా అనేది ముఖ్యమన్నారు. సమాజాన్ని కవులు ఎలా దర్శిస్తారు, ఏ కోణంనుండి దర్శిస్తారనే అంశం ఆధారంగా నాటకం విలువ ఉంటుందన్నారు. జాషువాలాంటి కవులు అంటరానితనానికి వ్యతిరేకంగా, పేదల సమస్యలకోసం రచనలు సాగించి నందునే వర్తమాన సమాజానికి అతనొక దార్శనికుడ య్యాడని గుర్తుచేశారు. అలాంటి రచయితలు, నాటికలు ఈ నాటి యువకులనుండి రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నన్నపునేని నాగేశ్వరరావు, డాక్టర్ చదలవాడ నాగేశ్వర రావు, డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, చెన్నుపాటి వజీర్ తదితరులు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు.

నేడు ప్రదర్శించే నాటికలు ఇవే...

27వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ ఉంటుంది. 6.30 గంటలకు విశాఖపట్నం నవ చైతన్య నాటక సమాజం వారి 'ఇంతింతై' నాటిక, నిజామాబాద్ జాబిల్లి కల్చరల్ సొసైటీ వారి 'అసురవేదం' నాటిక ప్రదర్శన ఉంటాయి.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం విద్యారంగ సమస్యలపై మ్యూజియం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్స్, వర్క్బుకు, మూడుజతల ఏకరూప దుస్తులు, తెలుగు-ఇంగ్లీష్ డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఇవన్నీ ప్రభుత్వం పూర్తిగా అందించలేకపోయిందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా రెండో దశ పనుల పూర్తి కాకపోవడం వల్ల వారందరికీ తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాపౌట్స్ పెరిగాయి. ముఖ్యంగా బాలికలు ప్రభుత్వ విద్యకు దూరమయ్యారన్నారు. 6 నుండి 10 కిలోమీటర్లు నడిచి, లేదా సైకిళ్ల మీద వెళ్లాల్సిన స్థితి వల్ల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ 26వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా ప్రాథమిక పాఠశాలలను ముక్కలు చేసిందని మండిపడ్డారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థులే కొనుగోలు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాంట్రాక్టు అధ్యాపకులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, బాత్రూమ్, మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలూ, ల్యాబ్, లైబ్రరీ వసతులు మెరుగుపర్చడం లేదు. ప్రభుత్వ విద్యా మరింత దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా బాలికల కన్వీనర్ ఎస్.కే జాహీదా, జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి, మాధవ్, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు పునీత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

'స్టెల్లా'లో వరల్డ్ టూరిజం డే

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బెంజిసర్కిల్ వద్ద గల మారిస్‌స్టెల్లా కళాశాలలో మంగళవారం వరల్డ్ టూరిజం డే సెలబ్రేషన్స్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జశింత క్వాడ్రస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో టూరిస్ట్ డెస్టినేషన్స్ ఉన్నాయని వాటిలో విజయవాడ చుట్టుపక్కల ఎన్నో ప్రాంతాలు పర్యాటకంగా ఎంతో ప్రసిద్ధి చెందాయని తెలిపారు. టూరిజం రంగాన్ని ఎంచుకున్న వారికి ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. టూరిజంలో కూడా అనేక కొత్త కోర్సులు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులకు టూరిజం డే సందర్భంగా పోటీలను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉషా కుమారి, సీనియర్ లెక్చరర్ ప్రశాత దాస్ పాల్గొన్నారు.

వెండి కుందులు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన దాత మహేష్ అగర్వాల్ రెండు వెండి కుందులను (బరువు 1048 గ్రాములు) ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని మంగళవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

ఉపాధ్యాయురాలికి నివాళి

పెనుగంచిప్రోలు : స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు వెంకటరమణ మంగళ వారం మృతిచెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెం దారు. విషయం తెలుసుకున్న జెడ్పిటిసి నాగమణి, జిల్లా వైసిపి సీనియర్ నేత నాగేశ్వరరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పలు పార్టీల నాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

అంగన్వాడీలకు అవగాహన

పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని ముండ్లపాడు అంగన్వాడీ 3 సెంటర్‌లో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో రక్త హీనత, చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషకాహార మహోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మి భార్గవి సూపర్ వైజర్ ఉషారాణి, నాగమణి ఆదేశాలు మేరకు నిర్వహించారు. రక్త హీనత వల్ల కలిగే నష్టాలు, చిరు ధాన్యాలు వల్లన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ వెంకట రమణ, అలివేలు పాల్గొన్నారు.

బధిరుల ఏడో జాతీయ క్రికెట్ టోర్నీకి ఎన్‌టిటిపిఎస్ కార్మికుడు

ఇండియన్ డెఫ్ క్రికెట్‌కు ఎంపికైన క్రీడాకారులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇండియన్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ 7వ నేషనల్ క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్నాయి. 14 మందితో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో డా.యన్.టి.టి.పి. యస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న నాగూర్ పాషా అత్యంత ప్రతిభ కలిగిన క్రీడా కారుడు. క్రికెట్‌లో ఆల్ రౌండర్ ప్రతిభ కలిగిన నాగూర్ పాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక అవ్వడం ఇది ఐదో పర్యాయం. గతంలో పూణే, కాశ్మీర్, బొంబాయి, బెంగళూరు తదితర ప్రముఖ నగరాల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని సత్తా చాటాడు. నాగూర్ పాషా మన రాష్ట్ర జట్టుకు ఎంపిక అవ్వడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, యన్.టి.టి.పి.యస్ అధికారులు, తోటి కార్మికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లీగ్ దశలో ఐదు రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్ జట్టు మ్యాచ్‌లు ఆడనుంది,మెరుగైన ఫలితాలు సాధిస్తే క్వార్టర్ ఫైనల్,సెమీ ఫైనల్,ఫైనల్స్ కు చేరుతుంది. అత్యంత ప్రతిభ కలిగిన స్థానిక క్రీడాకారుడైన నాగూర్ పాషా కేవలం క్రికెట్ మాత్రమే కాక వాలీబాల్, షటిల్‌లో సైతం అనేక పతకాలు సాధించారు. ఇటువంటి ప్రతిభ కలిగిన క్రీడాకారుడికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.